# ఎవరు తేకుంటే ఎవరు ఏకుంటే

**నేమాని వీరభద్రరావు**

రామునాయుడు రంగారాయపురానికి మునసబు. గ్రామస్థులందరికీ అతనంటే ఎంతో గౌరవం. అధికారి కదా అని ముందొకమాట, వెనకొకమాట అనిపించుకొనే ప్రవర్తన కాదు, రామునాయుడుది. రంగారాయపురంలో పూర్వు లెప్పుడో కట్టిన దేవాలయం పాడుపడింది. రామునాయుడు గ్రామాధికారం చేపట్టినప్పటి నుండి అనుకుంటున్నాడు, దేవాలయాన్ని ఎలాగైనా బాగు చేయించాలని. ఒక రాత్రి అందరూ భోజనాలు చేశాక పెద్ద మర్రి క్రింద సమావేశ మయ్యారు. గ్రామంలోని దేవాలయం బాగు చేయించగలందులకు గల అవసరాన్ని రాము నాయుడు అందరికీ తెలియజెప్పేడు. తాహతుకు తగినంత విరాళం యివ్వవలసినదిగా అందరినీ కోరాడు. వెంటనే మునసబు రామునాయుడు, కరణం వెంకోబరావు, గ్రామంలో పెద్దని పించుకుంటూన్న నరుసునాయుడు యీ కార్యం నడిపించవలసినదిగా నిశ్చయింపబడింది.

మరుచటి దినం పుదయాన్నే రామునాయుడు మొదలైన వారు గ్రామంలో మోతుబరైన కన్నమనాయుడు యింటికి వెళ్లేరు :

"మీ విరాళం అందరికీ ఆదర్శప్రాయంగా వుండాలి" అన్నారు.

"నేను ముందు అనుకున్నట్టుగానే రు 500/- లు యిస్తున్నాను" అని సొమ్ము రామునాయుడు చేతిలో పెట్టేడు నరుసునాయుడు.

తరువాత యువకుడు, ఉత్సాహవంతుడు, ఆస్తిపరుడు అయిన రాజారెడ్డి యింటికి వెళ్లేరు: రాజారెడ్డి ఎంతో మర్యాద చేసి రామునాయుడు చేతిలో వెయ్యినూటొకటి వుంచేడు.

రామునాయుడు తానుతలపెట్టిన కార్యం సఫలమవబోతూందని మనసులో సంతోషించేడు :

మరుచటి దినంనుంచి విరాళాలు చురుకుగా వసూలు అవడం మొదలు పెట్టేయి. రు. 5/- లు యిచ్చిన వారు కూడా చాలామంది వున్నారు. ఏ ఒక్క యింటికీకూడా దేవాలయ నిర్మాణంలో భాగం వుండకుండా వుండరాదని రామునాయుడి కోరిక. కడు బీద వాళ్ల యింటికికూడా వెళ్ళి వచ్చేరు.

రంగారాయపురంలో అచ్చమ్మ అని ఒక బీదరాలుంది. ఆమెకు భర్త పోయేడు. పసంతనను ముగ్గురు పసిపిల్లలను ఆమె పోషించాలి. రోజూ కష్టపడి ఎనిమిదణాలు తెచ్చుకుంటూ, ఏదో గంజికాచి పిల్లలూ తనూ బ్రతుకుతున్నారు. రామునాయుడు అనుకున్న ప్రకారం అచ్చమ్మ దగ్గరకు కూడా విరాళానికి వచ్చేడు. ఆమె వుండే యిల్లు ఆమె పిల్లల పరిస్థితి చూచి రామునాయుడికి జాలికలిగింది. ఆమెను విరాళం యిమ్మని అడగడమే అతనికి ప్రాణాంతకమైంది. కాని పద్ధతి ప్రకారం అడిగేడు.

"అయ్యా, యీ దినం ఎనిమిదణాల కూలి సంపాదించేను. యీ సొమ్ము దేవాలయ కట్టడంలో వుపయోగ పడాలి." అని అచ్చమ్మ రామునాయుడికి యిచ్చింది.

"అచ్చమ్మా, యీ పూట భోజనం

---

## బహుమానం

కార్యం! అతను నీకు అపకారి! అక్కడనుంచి అతన్ని క్రిందికి త్రోసి, నీపగ సాధించుకోగలవు! కాని, అలా చేయకుండా అతన్ని అపాయాన్నుంచి కాపాడగలిగావు! ఎవరైతే మనసులోని, నిష్కల్మషాన్ని ప్రకటించి శత్రువుని సైతం ప్రాణాపాయాన్నుంచి రక్షించగలరో, వారు నిజంగా మానవోత్తములు! బహుమానానికి నీవే అర్హుడవు!" అన్నాడు.

తమ్ముడు బహుమానం పొందాడన్న యీర్ష్యలేకుండా, అంతటి ఘనకార్యం చేసినందుకు పెద్ద వాళ్ళిద్దరూ ఎంతో సంతోషపడి, తమ్ముడ్ని ఎంతగానో మెచ్చుకున్నారు.

మణిహంతుని అనంతరం, ముగ్గురూ వ్యాపారం చేసి, ఎంతో కీర్తిని గడించారు! ★

చెడగొట్టుకొని, పిల్లలను యిబ్బంది పెట్టి నీవు యీ సొమ్ము యివ్వొద్దు నీ మనస్సే ప్రధానం. అదే చాలు" అని రాము నాయుడు సొమ్ము పుచ్చుకోలేదు. కాని అచ్చమ్మ బలవంతం మీద తీసుకోక తప్పిందిగాదు.

ఆ రాత్రే పెద్ద మఱ్ఱి క్రింద సభ జరిగింది. గ్రామస్థులందరూ హాజరయ్యారు. "ఎవరు అందరికన్నా హెచ్చు సొమ్ము యిచ్చేరు" అని వెంకునాయుడు ప్రశ్నించేడు.

"రాజారెడ్డి రు. 1000 లు. యిచ్చేడు" అని చెప్పగానే అందరూ రాజారెడ్డిని అభినందించేరు. "ఎవరు అందరికన్నా తక్కువ సొమ్ము యిచ్చేరు" అని సోమునాయుడు ప్రశ్నించేడు. "అచ్చమ్మ రు 0-8-0 లు యిచ్చింది. కాని యీ సందర్భంలో ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ నిర్ణయించవలసిన బాధ్యత మీ అందరిమీదా వుంది. ఎందుచేత ననగా, రాజారెడ్డి ఆగర్భ శ్రీమంతుడు. దానికి తగినట్లుగా దానపరుడు. అతనికున్న అంతులేని లో రు. 1000/- ఒక భాగమే ఆస్థి అవుతుంది. కాని అచ్చమ్మ రోజుకు రు. 0-8-0 లు మాత్రం సంపాదించి, ఆపూటపస్తుండి దేవాలయం కోసం రు. 0-8-0 లు విరాళం యిచ్చింది. అంటే తనకున్నదంతా యిచ్చిందన్న మాట. యిచ్చినది రు. 0-8-0 లు అయినా వున్నది "అంతా" యివ్వడంలో రాజారెడ్డి కన్న యీమే ఎక్కువ" అని సభలో రామునాయుడు చమత్కరించేడు.

సహృదయుడైన రాజారెడ్డి లేచి సభలోనివారందరికి "రాము నాయుడు చెప్పినమాటల్లో ఎంతేనా సత్యం యిమిడివుంది. నిజంగా యిక్కడ వెయ్యిమొదలు అయిదు రూపాయిలు యిచ్చిన వారందరి కన్నా అచ్చమ్మవిరాళమే హెచ్చయినది" అని నిరాడంబరంగా చెప్పేడు.

"భగవంతుని దృష్టిలో "ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ" అన్న ప్రశ్నే లేదు. అని రామునాయుడు సభ చాలించేడు.

★

# బాబు

**'శాలివాహన'**

పాలగిన్నెతోడ అమ్మ
పాలు పిదుక నేగగా,
పాలు త్రాగుచుండె దూడ
బాబు చూచుచుండగా

"అయ్యో, చూచుచుంటి వేర
అబ్బురంబు కల్గెనా?
విప్పుకొనగ లేగదూడ
చెప్పవైతి వేలరా?

"చుక్క మిగులకుండ పాలు
శుభ్రముగా తాగెనే
రేపు చల్దిలోకి ఎట్లు
పెరుగు నీకు వచ్చురా?"

అనుచు నిట్లు బాబుతోడ
అమ్మ నగుచు పల్కగా

బదులు చెప్పె నిట్లు బాబు
మృదు మధుర విధంబుగా
"తల్లివైపు దూడ చూచి
జాలి గొలుపునట్లుగా
పిలువ సన్నగొంతుతోన
నిలువలేకపోతినే

ఆకలయ్యోనేమొ యనెడి
అనుమానము కల్గె, నే
దూడ త్రాడు విప్పగానె
దుముకుకొనుచు వెళ్లెనే

పెరుగు లేకపోయిన మరి
బేడ పెట్టి కొందుమే
కాని, పాలులేక దూడ
కాక లెట్లు తీరునే."

అనుచు బాబు పలుక అమ్మ
ఆనందము నొందెను.
ముద్దుబాబు బుగ్గపైన
ముద్దులు కురిపించెను!


ఉచిత బహుమానం !



నం. 501 తలనూనె నుపయోగించువారి జుట్టు విరివిగా పొడుగుగా అందముగా తుమ్మెదవలె యుండును.
ఒకసీసా రు. 2-8-0; 3సీసాలు రు. 6-8-0 ఒక్క బాటిలు కొంటే 15 సం॥ గ్యారంటి రిష్టువాచి, ఒక క్రొత్త బంగారు వుంగరం బహుమానం 3 సీసాలు ఒక్కసారి కొంటే నాల్గు రిస్టువాచీలు, 4 వుంగరాలు బహుమానం. ఇందులో ఏది నచ్చకున్నా ధర వాపస్.
Saniyasi Ayurvedic Pharmacy,
(A.P.M.) P. B. 1397, Delhi.
కొతాదార్లుతమఅడ్రెస్ ఇంగ్లీష్‌లోవ్రాయాలి.



మీ కుటుంబము మీరు వండే ఆహారమందలి పుష్ఠికరమైన పదార్థముల నన్నిటిని పొందుచున్నారా? ఆహారమందలి పుష్ఠికరపదార్థములను, సరియైన వండే పద్ధతులు ఎట్లు కాపాడగలవో తెలిపే ఉచిత కరపత్రము కొరకు వ్రాయుడు:
ది డాల్డా అడ్వయిసరీ సర్వీస్
పోస్టు బాక్సు 353, బొంబాయి 1
HVM. 269-722 TL